- చెడు కలైనా, మంచి **కలైనా** 'సుఖనిద్ర'కు ఆటంకమే.
  పాప కర్మయినా, పుణ్య **కర్మయినా** 'మోక్షాని'కి ఆటంకమే.

- స్వరూప స్థితి నుండి **జారటం** 'జీవితం' అయ్యింది.
  తిరిగి స్వరూప నిష్ఠలోకి **చేరటం** 'ధ్యానం' అయ్యింది.

- మేల్కొన్న తరువాత **స్వప్నం** ఉండదు. (ఎవడి కల వాడిదే)
  మరణం తర్వాత **ప్రపంచం** ఉండదు. (ఎవడి లోకం వాడిదే)

- ఇక్కడ నీదేమీ లేదు ... నీది **వున్నట్టు** అనిపించినా;
  అసలు నీవు లేనే లేవు ... నీవు వున్నట్టు **అనిపించినా** కూడా.

- ఏ శక్తి అయితే నిన్ను **సృష్టించిందో**,
  ఆ శక్తే నీవు చేయవలసిన **పనులన్నింటినీ** చేసేలా చూస్తుంది.

- ఘన, ద్రవ పదార్థాల వలన **శక్తి రాదు**.,
  శక్తి నుండే ఇవి **ఉద్భవించినాయి**.

- భగవద్గీతలో కృష్ణుడు పలికిన '**అహం**' శబ్దం యొక్క అర్థం –
  కృష్ణుడు కాదు. అనంత **చైతన్యమే**...